## మల్లన్న జాతరలో ఎమ్మెల్యే పూజలు

కంది, మార్చి 5, (ప్రభాతవార్త): ఇంద్రకరణ్‌లో మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగు తున్నా యి. గ్రామంలో కొనసాగుతున్న జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం సంగారెడ్డి శాసన సభ్యులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) పాల్గొని స్వామి వారి కి ప్రత్యేక పూజా కార్యక్రమా లు నిర్వహించారు. జాతర ఉత్సవాలకు చేరుకున్న జగ్గారెడ్డికి జాతర నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే జాతర ఉత్స వాలతో ప్రజల్లో సోదరభావం పెరగడంతో పాటు ఆధ్యాత్మికత పెరుగుతుందన్నారు. మాజీ ఎంపిపి అధ్యక్షులు ఆంజనేయులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



ఇంద్రకరణ్‌లో మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## ఘనంగా రేణుకాచారి జయంతి ఉత్సవాలు

**హాజరైన ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్**

ఝరాసంగం, మార్చి 5, (ప్రభాతవార్త): సిద్ధాంత శిఖామణి జగద్గురువు శ్రీ రేణుకాచార్య జయంతి ఉత్సవాలను మండలంలోని బర్దిపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలను జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



దత్తగిరి ఆశ్రమంలో రేణుకాచారి జయంతిని జరుపుకుంటున్న దృశ్యం



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

## ఏడుపాయల్లో భక్తుల సందడి

**పాపన్నపేట, మార్చి 5, ప్రభాతవార్త:** ఏడుపాయల్లో కొలువున్న వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలను భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి భోనాలు సమర్పించి కుంకుమార్చన, ఒడి బియ్యం నింపడం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి ఛైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మదుసూదన్‌రెడ్డి, సూర్య శ్రీనివాస్, రవి, వీర్‌కుమార్, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్‌లు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, మురళీధర్‌లు వేద మంత్రాలు వల్లిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ నేతృత్వంతో బందోబస్తును నిర్వహించారు.

## మండలంలో హాత్ సే హాత్ జోడో



మండలంలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**పాపన్నపేట, మార్చి 5, ప్రభాతవార్త:** మండలంలోని యూసుఫ్‌పేట, ఆరెపల్లి గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాయకులు ఇంటింటికి వెళ్లి కాంగ్రెష్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పంట రుణాల మాఫీపై వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిసి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గతంలో యూసుఫ్‌పేట గ్రామాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దత్తత తీసుకున్నారని, గ్రామంలోని ఆయా వార్డులలో గతంలో కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్దే కానవస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్దిని ఎమ్మెల్యే విస్మరించారని, ఇందుకు బహిరంగ చర్చకు తాము సిద్దంగా ఉన్నామని, అధికార పక్షం వారు చర్చకు వస్తారా అని సవాల్ విసిరారు. రైతులు తాము చేసిన పంట రుణాలను తిరిగి కట్టవద్దని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల రూపాయలను ఏక కాలంలో మాఫీ చేయనుందన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యాస్ సిలెండర్‌ను 5వందల రూపాయలకే అందిస్తోందని, తెలంగాణలో సైతం తాము అధికారంలోకి రాగానే 58వందలకే గ్యాస్ సిలెండర్‌ను అందిస్తామన్నారు. కార్యక్రమంలో పిసిసి నాయకులు సుప్రభాతరావు, మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, నాయకులు హఫీజోద్దిన్, శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, రమే ష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌కుమార్, రాజశేఖర్, బాగారుఎడ్డి, ఖలీం, నాగరాజు, శంరెడ్డి, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## నేడు శివ్వంపేటకు సిఎం ముఖ్య కార్యదర్శి రాక

**శివ్వంపేట, మార్చి5, ప్రభాతవార్త:**

శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య కార్యదర్శి సింగాయపల్లి నర్సింగరావు పర్యటించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ది పనులకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీంట్లో బాగంగానే మండల కేంద్రమైన శివ్వంపేటతో పాటు చిన్న గొట్టిముక్కల గ్రామాలలో జరుగుతున్న మన ఊరు-మన బడి కార్యక్రమాల అభివృద్ధి పనులను సీఎం ముఖ్య కార్యదర్శి నర్సింగరావు పరిశిలించనున్నారు. అదే విధంగా పనులను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను రెండు రోజుల నుండి స్థానిక ఎంపీపీ కల్లూరి హరిక్రిష్ణ, తహసీల్ధార్ శ్రీనివాస చారి, ఎంపీడీవో తిరుపతి రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ అమరెశ్వర్, ఎఈ బాస్కర్‌తో కలిసి పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి రాక సందర్భంగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితారెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా కూడ హజరవుతున్నట్లు అధికార వర్గాల ద్వార తెలుస్తుంది. ఈ కార్యక్రమం కింద చిన్నగొట్టిముక్కుల పాఠశాలకు 2కోట్ల28లక్షలు మంజూరయ్యాయి. శివ్వంపేట పాఠశాలకు కోటి రుపాయలు మంజూరయ్యాయి.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎంపీపీ కల్లూరి హరిక్రిష్ణ

# వడ్లు కొనమంటే అవహేళన చేసిన కేంద్రం

**రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/సిద్దిపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త : కేంద్రంలోని బిజెపి సర్కారు ఈ యాసంగిలో వడ్లు కొనమని..తెలంగాణ వాసులను నూకలు బుక్కమని అవహేళన చేసిందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రావుకూకుల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవంతో పాటు ఇంద్రగూడెం నుంచి దుబ్బాక మండల పరిధిలోని అప్పన్నపల్లి గ్రామం వరకూ రూ. 33 లక్షలతో నిర్మించ తలపెట్టి బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే రసమయితో కలిసి అదివారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ యాసంగిలో కేంద్ర ప్రభుత్వం వడ్లు కొన్నా కొనకపోయినా..బిఅర్ఎస్ సర్కారు వడ్లు కొంటుందని రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదని ధీమాగా ఉండాలన్నారు. కులం, మతం పేరిట ఓట్లు పొందడమే బిజెపి లక్ష్యమన్నారు. డీజిల్, సిలిండర్ ధరలు పెంచడంతో పాటు ఉన్న ఉద్యోగాలను తొలగించడం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకాలకు పెట్టడం తప్ప బిజెపి సర్కారు ప్రజలకు చేసిందేమిలేదన్నారు. సిఎం కెసిఅర్ ప్రత్యేక చొరవతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రావురూకుల గ్రామం మీదుగా రూ.160 కోట్లతో నిర్మిస్తున్న రింగ్ రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలన్నారు. రోడ్డు నిర్మాణంలో ఇండ్లు కోల్పోయే వారికి రూ. 3 లక్షల గ్రాంట్ రూపేణా అందిస్తామన్నారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జడ్పీటిసి శ్రీహరిగౌడ్, ఎంపిపి శ్రీదేవి చందర్‌రావు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, బిఅర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**చిన్నగుండవెల్లిలో..**

ఈ యాసంగిలో రాష్ట్రంలో 54 లక్షల ఎకరాలలో వరిసాగు చేస్తే..ఎపిలో కేవలం 16 లక్షల ఎకరాలలో వరి సాగు చేశారని సిఎం కెసిఅర్ రైతు శ్రేయస్సు కోసం చేస్తున్న కృషితోనే సాధ్యమైందని మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్నగుండవెల్లిలో ఎమ్మెల్యే రసమయితో కలిసి రైతు వేదిక, యోగ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో పండిన వరి ధాన్యం నాలుగు రాష్ట్రాలకు అన్నం పెడుతుందన్నారు. ప్రతి రైతు అయిల్‌ఫామ్ సాగు చేయడానికి ముందుకు రావాలన్నారు. రైతులకు మేలు చేయడమే బిఆర్ఎస్ సర్కారు ధ్యేయమన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**బుస్సాపూర్‌లో..**

ఎత్తుపై ఉన్న బుస్సాపూర్ గ్రామానికి రాష్ట్రంలోనే మొదటిసారిగా ఇరిగేషన్ పైపులైన్ ద్వారా పొలం వాకిట్లోకి సాగునీరు అందచబోతున్నామని మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభంతో పాటు రెడ్డి సంక్షేమ భవనానికి శంకుస్థాపన, మహిళ భవనం, గ్రంధాలయం, రూ.16 లక్షలతో వ్యయంతో 10 మెట్రిక్ టన్నుల స్టోరేజీ కలిగిన కోల్డ్ స్టోరేజీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం కెసిఅర్ కృషితో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు వస్తుందన్నారు. ఈనెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా 2 యేండ్లుగా పెండింగ్‌లో ఉన్న వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ బ్యాంకులలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ సదాశివరెడ్డి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

## బిఆర్ఎస్ రైతు ప్రభుత్వం

**ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి**

**చిన్నశంకరంపేట, మార్చి5, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మల్లుపల్లి, శాలిపేట గ్రామాలలో సీసీ రహదారి నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని రాష్ట్రం కేసీఆర్ పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోని రాక ముందు రవాణ సౌకర్యం మెరుగుపర్చాలన్న ఉద్దేశంతో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులకు అదనపు ప్రాధాన్యతను కల్పిస్తున్నారని అన్నారు. రైతులకు రైతు భీమా, రైతు బంధు, దళిత బంధు, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ వంటి పథకాలతో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలించిందన్నారు. శాలిపేట గ్రామాభీవృద్ధికి రూ.10లక్షల రుపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చిన్నశంకరంపేట పట్టణ కేంద్రం తరువాత పెద్ద గ్రామం శాలిపేట అని, తమ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటించాలని పరిసర ప్రాంతాల గ్రామస్థులు కోరగా, పరిపాలన సౌలభ్యం అవ్వడానికి కోత్త మండలాలను ముఖ్యమంత్రి విస్తరించారని, ఈ విషయాన్ని మంత్రి మండలి సమావేశంలో చర్చిస్తానని, ముఖ్యమంత్రి దృష్టికి తిసుకెళ్తానని హామినిచ్చారు. అలాగే యువజన సంఘం భవనం ఏర్పాటుకు కూడ నెలాఖరి వరకు మంజూరు చేస్తానని హామినిచ్చారు. యువకులు గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరగా సోంత ఖర్చులతో పోటి పరీక్ష పుస్తకాలు, మహానీయుల జివిత చరిత్ర పుస్తకాలను, పత్రికలను వచ్చేలా ఏర్పాటు చేస్తానని తెలిపారు. అనంతరం మల్లుపల్లిలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులతో సమస్యల గురించి ఆరా తీశారు. నీటీ కాలువ నిర్మాణానికి, సీసీ రహదారికి రూ. 5లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం గౌడ్, సర్పంచి పోచయ్య, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, సర్పంచులు లక్ష్మీ, రాజిరెడ్డి, గోపాల్ నాయక్, రాజాసింగ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, సిద్దిరాంలు, సుధాకర్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు, నాయులు పాల్గోన్నారు.

# ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు

**- పేదల దోస్తీ బస్తీ దవాఖానాలు**
**-త్వరలోనే ఆసుపత్రిలో రక్త నిధి కేంద్రం ఏర్పాటు**
**మంత్రి తన్నీరు హరీష్ రావు**

**దుబ్బాక, మార్చి 5, ప్రభాతవార్త:**

మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కోరిక మేరకు దుబ్బాక 100 పడకల ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట ఆర్థిక, ఆరోగ్య,వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో 16 వార్డులో వార్డు కౌన్సిలర్ దేవుని లలిత వార్డులో వంద పడకల ఆసుపత్రలో డయాలసిస్ సెంటర్‌తో పాటుగా రింగ్ రోడ్డు నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. అలాగే రామ సముద్రం కట్టపై వీధి లైట్లు, బెస్తా సంఘం అభివృద్ధికి నిధులతో పాటుగా డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద బస్తీ దవాఖానను ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, ఫారుక్ హుస్సేన్, జెడ్పీ చైర్మన్ రోజాశర్మలతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించే క్రమంలో ఆసుపత్రికి డయాలసీస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కోరగా 100 పడకల ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ కు తగినా ఏర్పట్లు చేపిస్తాన్నాని మాట ఇచ్చాను, అదే మాట ప్రకారం ఈ రోజు డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిచుకున్నామని తెలిపారు. కిడ్నీ సంబందిత వ్యాధులు ఉన్న రోగులు గతంలో కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వైద్యం కోసం వెల్లె వారిని నేటి నుండి కిడ్నీ సంబంధిత రోగుల సమస్యలు తీరుతాయన్నారు. డయాలసిస్ సెంటర్ డయాలసిస్ రోగులకు వరంగా మారిందన్నారు. డయాలసిస్ రోగులకు ఆసర పెన్షన్, ఉచిత బస్‌పాస్ అందిస్తున్న ఘనత కేవలం కేసిఆర్ సర్కార్‌దేనన్నారు. త్వరలో వంద పడకల ఆసుపత్రిలో రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.



పేషెంట్ ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకుంటున్న మంత్రి హరీష్‌రావు

వంద పడకల ఆసుపత్రిలో రోగులకు మేరుగైన వైద్యం అందిస్తున్నట్లు మంత్రి కితాబు ఇచ్చారు. అన్ని వసతలుతో కూడిన వెజ్, నాన్ వెజ్ ఇంటిగ్రెటేడ్ మార్కెట్ పనులను వారంలో ప్రారంభిస్తామని వెల్లడించారు. తెలంగాణ సర్కార్ పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా బస్తీదవాఖానాలను ఏర్పాటు చేసి 57 రకాల పరీక్షలు, 154 రకాల మందులని ఉచితంగా ఆందిస్తున్నది ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కాశీనంధం, మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చింతల జ్యోతికృష్ణ, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, ఏఈ పృధ్వీరాజ్, ఎంపిడిఓ భాస్కర శర్మ, బిజెపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీశక్తి ముందు ఏ శక్తి నిలువదు : కాచం సుష్మ



ఉమెన్స్ డే సందర్భంగా మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

**మెదక్ రూరల్, మార్చి5, ప్రభాతవార్త:**

సమాజంలో మహిళలకు ఉన్న ప్రాధాన్యత ఎవరికి లేదని ఆర్యవైశ్య మహసభ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారద అన్నారు. మార్చి 8న ఉమెన్స్ డే సందర్భంగా మెదక్‌లో జికెఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆర్య వైశ్య మహిళల సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో గోప్పదని మహిళలు లేనిదే మనుగడ లేదని, ఆమె అన్నారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాచం సుష్మ మాట్లాడుతూ ప్రపంచంలో మహిళా శక్తి ముందు ఏ శక్తి నిలువలేదన్నారు. మహిళలు సంఘటితంగా ఉంటే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. అలాగే రాష్ట్ర మహిళా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కల్వ సుజాత మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నారని, రాష్ట్ర అధ్యక్షురాలిగా, ప్రధానకార్యదర్శిగా, కోశాధికారిగా ఉన్న తాము ముగ్గురం రాష్ట్రంలో మూడు ముఖ్యమైన పార్టీలకు చెందిన వారం అని ఈ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన భూమిక పోషించునున్నామని అలాగే మెదక్ జిల్లా అధ్యక్షురాలు రాగి వనజ కాబోయే మున్సిపల్ చైర్ పర్సన్ అవ్వాలంటే, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్‌ను ఎమ్మెల్యే గెలిపించుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షురాలు శ్రీనివాస్, మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క దశలో మహిళల పాత్ర లేనిదే సమాజంలో ముందుకు పోతలేదని, అన్ని రంగాలలో మహిళలు అబివృద్ధి చెందుతున్నారని అన్నారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన చంద్రపాల్ మాట్లాడుతూ తాను త్వరలో ప్రత్యక్ష రాజకీయాలకు స్వస్తి చెప్పనున్నానని, అయితేనేం మెదక్ నియోజక వర్గం నుంచి వైశ్య సోదరులు ఏ పార్టీ వారైన వారిని అత్యధితక మెజార్టితో గెలుపించుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మహిళా బాధ్యులు కొత్త పద్మ, స్వాతి, సుమన, వైశ్య సంఘ ప్రతినిధులు రాగి అశోక్, చక్రపాణి, మెదక్ పట్టణ అధ్యక్షుడు శ్యాం రావు, నారాయణ, శ్రీను పాల్గోన్నారు.

# అర్బన్ పార్కును అందుబాటులోకి తీసుకురావాలి : కలెక్టర్

**గజ్వేల్, మార్చి 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ అర్బన్ పార్కులో గల కాటేజీలకు మరమ్మతు నిర్వహించి మే చివరిలోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం గజ్వేల్ అర్బన్ పార్కును సందర్శించి వాకింగ్ ట్రాక్, వాచ్‌టవర్, కాటేజీలను మరియు సందర్శకులను ఆకర్షించడం కోసం, మార్నింగ్ వాకర్స్ కోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలు తనిఖీ చేశారు. 2 కోట్ల రూర్బన్ మిషన్ నిధులతో పార్కులో ఏర్పాటుచేసిన 12 కాటేజీలను పరిశీలించి ఇప్పటికి కోటి 50 లక్షల రూపాయల వ్యయంచేసి నిర్మించిన కాటేజీలను మరో 50 లక్షల రూపాయలు ఖర్చుచేసి మే నెల చివరి వరకు సందర్శకులకు అందించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా సందర్శకులను అధిక సంఖ్యలో ఆకర్షించేలా పార్కులో గల విశేషాలపై రాజీవ్ రహదారి వెంబడి ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రతిరోజు స్థానిక ప్రజలు సందర్శించేలా ప్రచారం చేయడంతో పాటు మార్నింగ్, ఈవినింగ్ వాకర్స్ కోసం వసతులు కల్పించాలని, సైక్లింగ్ కోసం ప్రత్యేక సైకిళ్ళను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం కొండపాక మండలం లకుడారం బీటులోని మల్లన్న వనం అటవీ ప్రాంతంలో 10 కిలోమీటర్లకు పైగా మల్లన్న సాగర్ వ్యూ పాయింట్ వరకు నూతనంగా వేస్తున్న మట్టి రోడ్డుపై ప్రయాణించి రోడ్డు ఏర్పాటు రెండు నెలల్లోగా పూర్తి చేయాలని, వ్యూ పాయింట్ వద్ద వాచ్ టవర్ ఏర్పాటు చేయాలని జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఫారెస్ట్ సెక్షన్ మరియు బీట్ అధికారులు పాల్గొన్నారు.



అర్బన్ పార్కులో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణం

**- పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి**



కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, మార్చి5, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని శ్రీ సాయిబాలాజీ ఫంక్షన్‌హాల్‌లో శ్రీ వెంకటేశ్వర మహామంత్ర పీఠం ఆధ్వర్యంలో శ్రీనివాసుని కళ్యాణోత్సవాన్ని అశేష భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెల్దుర్తిలోని వాసవి ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో 111వ శ్రీనివాసుని కళ్యాణోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డి పాల్గోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వరునికి ప్రతి సంవత్సరం 7 కళ్యాణలకంటే తక్కువ కాకుండా కనీసం 111 కళ్యాణోత్సవాలను వివిధ ప్రాంతాలలో నిర్వహించేందుకు సంకల్పించడం జరిగిందన్నారు. అందులో బాగంగా వెంకటేశ్వరుని రథంతో పాటు శ్రీనివాస కళ్యాణోత్సవానికి కావలసిన సామాగ్రిని పూర్తిగా ఏర్పాట్లతో అందంగా అలంకరించారు. పూలు, పండ్లతో పాటు కుంకుమ, పసుపులతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ఘనంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణోత్స వంలో పాల్గోనే అవకాశం దక్కినందుకు భక్తులు ఎంతో అదృష్టం గా భావించారు. తిరుపతిలో ఏలా శ్రీనివాసుని కళ్యాణోత్స వాన్ని చేస్తారో అదే విధంగా శ్రీవెంకటేశ్వర మహ మంత్ర పీఠం ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో స్థానిక ఎంపీపీ స్వరూప నరెందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు రమేష్ గుప్తా, సుమారు 69 జంటలు కళ్యాణోత్సవంలో పాల్గోన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రాంతం గోవిందా నామ స్మరణతో మారు మ్రోగింది.

### 9 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రమేష్‌గౌడ్, స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి ఆంజనేయులు, క్రిష్ణాగౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, సర్పంచి శేఖర్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గోన్నారు.



గ్యాస్ సిలెండర్ పేలి పూరి గుడిసె దగ్ధం అయిన దృశ్యం

## పేలిన గ్యాస్ సిలెండర్.. పూరి గుడిసె దహనం

**పాపన్నపేట, మార్చి 5, ప్రభాతవార్త:** ప్రమాదావశాస్తు గ్యాస్ సిలెండర్ పేలిపోవడంతో పూరి గెడిసె దగ్ధ అయిన సంఘటన మండల పరిధిలోని నామాపూర్ గ్రామంలో ఆదివారం తెల్లవారు జాము చోటు చేసుకుంది. బాధితుడు, గ్రామానికి చెందిన ముచ్చ కిష్టయ్య కథనం ప్రకారం... కిష్టయ్య కుటుంబం పూరి గుడిసెలో నివాసం ఉంటోంది. ఆది వారం తెల్లవారు జాము గ్యాస్ సిలెండర్ ప్రమాదావశాస్తు పేలిపోవడంతో గుడిసెకు నిప్పంటుకుంది. గుడిసెలో దాచి ఉంచిన 2లక్షల రూపాయల నగదుతో పాటు రెండు తులాల బంగారం, 25తులాల వెండి, నిత్యావసర వస్తువులు, పట్టాదారు పాసు పుస్తకాలు కాలిబూడిదయ్యాయన్నారు. పాపన్నపేటలోని రెవిన్యూ కార్యాలయం అధికారులు పంచనామ నిర్వహించారన్నారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు కిష్టయ్య వినతి చేస్తున్నాడు.

## విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి



విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన దృశ్యం

**పాపన్నపేట, మార్చి 5, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాక గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితుడు గ్రామానికి చెందిన మహమ్మద్ బాబాకు చెందిన పాడి గేదెలు మేత కోసం గ్రామ శివారులోని ఏటిగడ్డ ప్రాంతానికి చేరుకుని మేత మేస్తుండగా వ్యవసాయ మోటార్లకు చెందిన విద్యుత్ వైర్లు తెగి గేదెపై పడటంతో పాడి గేదె అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాయన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే తమకు ఆదారంగా ఉన్న పాడి గేదె మృతి చెందిందని, లక్ష రూపాయల వరకు గేదె విలువ ఉంటుందన్నారు. విద్యుత్ అధికారులు తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు వినతి చేశారు.

## చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం కలిగి ఉండాలి

**కొండపాక, మార్చి 5, ప్రభాతవార్త:**

చదువుతో పాటు క్రీడల్లోను విద్యార్థులు నైపుణ్యం కలిగి ఉండాలని రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూర్‌పల్లి మండల పరిధిలోని లకుడారంలో గ్రామంలోని క్రీడాకారులకు వాలీబాల్, నెట్‌ను క్రీడాకారులను అందజేసి మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉంటుందన్నారు. భవిష్యత్‌లో యువత మంచి చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు.

## నూతన కార్యవర్గం

**కొండపాక, మార్చి 5, ప్రభాతవార్త:** కొండపాక మండల పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేశిరెడ్డి రాంచంద్రారెడ్డి, గౌరవాధ్యక్షులుగా బొద్దుల కనకయ్య, ఉపాధ్యక్షులుగా కంజర్ల రాజేష్, కోశాధికారిగా టి.సత్యం, కార్యదర్శిగా గజ్వేల్ రమేష్, ముఖ్య సలహాదారులు, సలహాదారులుగా సి.హెచ్.మురళిమోహన్, డి.వెంకటేష్, కె. నాగప్రసాద్, రవీందర్,సాయి, బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అంజనేయులు, వినయ్‌లను ఎన్నుకున్నారు.

## యాదవుల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

**-మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**గజ్వేల్, మార్చి 5 (ప్రభాతవార్త):**

యాదవుల కులవృత్తి గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించే విధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.11వేల కోట్ల వ్యయంతో 75 శాతం సబ్సిడీపై గొర్రెల యూనిట్‌లను పంపిణీ చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దే అని రాష్ట్ర పశుసంవర్థక శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ప్రజ్ఞాపూర్ గ్రామ శివారులోని ఎస్4 హోటల్ ప్రాంగణంలో యాదవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యాదవుల ఆరాధ్య దైవం కొమురవెల్లి మల్లన్న స్వరూపం ముఖ్యమంత్రి కెసిఆర్ అని పేర్కొన్నారు. కొమురవెల్లి మల్లన్న ఆలయం రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజల బాగోగులు పట్టించుకొని మన అభివృద్ధికి బాటలు వేసే ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. మాయమాటలు చెప్పే వారిని కాకుండా చేతల ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు. గత ప్రభుత్వాలలో హైద్రాబాద్ నగరానికే మన యాదవుల సదర్ పండుగను నిర్వహించేదని, రాష్ట్రం ఏర్పడ్డాక సదర్ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. యాదవుల సంక్షేమం కోసమే సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని, నీతి నిజాయతీకి మారుపేరు యాదవులం అని ముఖ్యమంత్రి అనేక సార్లు అసెంబ్లీలో ప్రకటించారన్నారు.ఈ యాదవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్‌కు మార్, జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాద గిరిరెడ్డి, ఫిష్ ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, బిఆర్ఎ స్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు మెదక్, కరీం నగర్ ఉమ్మడి జిల్లాల నుండి యాదవ సంఘం నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు.

## మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు

**దుబ్బాక, మార్చి 5, ప్రభాతవార్త:**

దుబ్బాక పట్టణంలో 16వ వార్డుళం 100 పడకల ఆసుపత్రి లో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిచడంతో పాటు రింగ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, ఫారుఖ్ హుస్సేన్, జడ్పీ చైర్పర్సన్ రోజాశర్మ, దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డిలకు కౌన్సిలర్ దేవుడు లలితా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రతిష్ఠాత్మకమైన గుర్తింపు పొందిన జంపిన్ హైట్స్**

జంపిన్‌హైట్స్ దాని భద్రతా ప్రమాణాలకోసం బలమైన టెస్టిమోనియల్‌లు, ప్రశంసనీయమైన గుర్తింపును పొందింది. వీడియోగ్రఫీ ఫొటోగ్రఫీ సౌకర్యాలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అజేయమైన ప్రజాదర ణను సృష్టించాయి. ప్రత్యేకించి మిలీనియల్స్ జెల్‌జెడ్‌లలో మునిగిపోయాయి. ప్రతి ఒక్కరూ తమ భయాలను ఎదుర్కోనేందుకు ఉత్సాహంగా ఉన్నప్పటికీ భద్రతా ప్రమాణాలు పరిగణలోకి తీసుకోవడానికి నమ్మ దగ్గిన ప్రశ్నగామారాయి.



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ ఆంజనేయులుగౌడ్

## ఇంటర్ విద్య ఎంతో కీలకం : ఎస్ఐ

**నర్సాపూర్, మార్చి 5.ప్రభాతవార్త:** విద్యార్థులకు ఇంటర్మీడిమెట్ విద్య ఎంతో కీలకమైనదని నర్సాపూర్ ఎస్ఐ శివకుమార్ పేర్కొన్నారు.ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామం సమీపంలోగల ఓ పంక్షన్ హాల్ లో వైష్ణవీ జూనియర్ కళాశాలలో చదువుతున్న సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతు ఇంటర్ దశలోనే విద్యార్థుల భవిష్యత్తు ఎటువైపు ప్రయాణించాలని ఆదారపడి ఉంటుందన్నారు.విద్యార్థులు పట్టుదలతో చదవి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.అనంతరం కళాశాల చైర్మన్ ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూతమ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు.తమ కళాశాలలో ప్రతి సంవత్సరం వెలువడుతున్న ఇంటర్ ఫలితాల్లో నియోజకవర్గ స్థాయిలో నెంబర్ వన్ గా ఉందన్నారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పృధ్వీరాజ్‌గౌడ్, ప్రిన్సిపాల్ రాజుగౌడ్, అధ్యాపక బృందం శివప్రసాద్, రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి 51 వేల ఇసుక విరాళం



ఇసుక విరాళరా ఇస్తున్న ,రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్, మార్చి 5 .ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో పద్మశాలీ సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మార్కొండేయ దేవాలయ నిర్మాణానికి ఆదివారం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ,రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్ తన వంతు సహాయంగా 51 వేల విలువ చేసే ఇసుకను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ మార్కొండేయ దేవాలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా 51 వేల విలువ చేసె ఇసుకను విరాళంగా ఇచ్చిన దాత మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ,రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్ ను పద్మశాలీ సంఘం నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, పద్మశాలీ స:ఘం అధ్యక్షులు నక్క ప్రభాకర్, ఉపాధ్యక్షులు నక్క పెంటేశ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో శ్రీ మల్లికార్జున్వామికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, తదితరులు

**నర్సాపూర్, మార్చి 5.ప్రభాతవార్త:** మండల పరిదిలోని గొల్లపల్లి గ్రామంలోని శ్రీ కేతకీ బ్రమరాంబిక సహిత మల్లికార్జనస్వామి ఆలయంలో ఆదివారం ను పురస్కరించుకొని నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఆలయ పూజారి హరిప్రసాద్‌శర్మ వేద మంత్రాల మధ్యన శ్రీ మల్లికార్జునస్వామికి అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, ఆలయ పూజారి హరిప్రసాద్ శర్మ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదు

**సింగాయిపల్లి గోపి, వాల్దాస్ మల్లేష్‌గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న సింగాయిపల్లి గోపి, మల్లేష్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్, మార్చి 3 .ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ లు అన్నారు.ఆదివారం నర్సాపూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ లు మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ ధర్నాల పేరుతో ప్రజలను పక్కదారి పట్టించాలని చూస్తుందన్నారు. విధ్యుత్, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ల పై రాష్ట్ర ప్రభుత్వం పన్ను అధికంగా వేస్తు కేంద్ర ప్రబుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.కెసిఆర్‌ప్రభుత్వం చేస్తున్న డ్రామాలకు రానున్న ఎన్నికోల్లో ప్రజలే తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్మంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, లతో పాటు నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్, రాష్ట్ర బిజెపి నాయకులు రఘువీరారెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, కౌన్సిలర్‌లు రాజెందర్, ఎరుకలి యాదగిరి, జిల్లా కార్యదర్శి నాగరాజు, శివ్వంపేట మండల బిజెపి అధ్యక్షులు నల్లరవిగౌడ్, చిలిపి చెడ్ అద్యక్షులు దశరథ, వెల్దూర్తి మండల బిజెపి అధ్యక్షులు నర్సింలు, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బిజెపి సీనియర్ నాయకులు దిగంబర్‌రావు, సురేశ్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్, బిజెవైఎం నాయకులు కిషోర్‌గౌడ్, భూత్ అధ్య క్షులు యాదగిరి, మణిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి మండల ప్రధాన కార్యదర్శిగా సాయితేజ

**అక్కన్నపేట, మార్చి5, ప్రభాతవార్త**

బహుజన సమాజ్ పార్టీ అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శిగా తొందురు సాయితేజను నియమించినట్లు పార్టీ నియోజకవర్గ అధ్య క్షుడు వేల్పుల రాజు, ఇంచార్జి ఎనగందుల శంకర్ తెలిపారు.ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయి తేజ గతంలో పార్టీ మండల అధ్యక్షునిగా పని చేశారని, ఆనేపథ్యం లో చేసిన కార్యక్రమాలను గుర్తించి ఆయనను ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## అమరుల స్థూపాన్ని నిర్మించడం సంతోషకరం

**మంత్రి హరీష్‌రావు**

**మిరుదొడ్డి, మార్చి 5, ప్రభాతవార్త :** తెలంగాణ అమరవీరుల అశమాలను, కలలను సీఎం కెసిఆర్ నెరవేరుస్తున్నాడని..అమరవీరుల త్యాగాలు మన కళ్ళ ముందు కనపడేలా శాశ్వతంగా గుర్తుండేలా కొండాపూర్‌లో అమరుల స్థూపాన్ని సర్పంచ్ పెద్ది కవితరాజు నిర్మించడం సంతోషంగా ఉందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మండల పరిధిలోని కొండాపూర్‌లో అమరవీరుల స్థూపాన్ని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, ఎమ్మెల్సీలు ఫారూఖ్‌హుస్సేన్, యాదవరెడ్డి, సర్పంచ్ పెద్ది కవితరాజులతో కలిసి ఆదివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. హైదారాబాద్ ట్యాంక్ బండ్‌లో సైతం జూన్ 2న అమరుల స్ఫూర్తి చిహ్నాన్ని ప్రారంభించి తెలంగాణ సమాజం ఎప్పటికీ అమరుల త్యాగాలు గుర్తుంచుకునేలా ఈ స్మారక చిహ్నం ఉండబోతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన ప్రతి ఒక్క అమరవీరుని కుటుంబానికి రూ.10 లక్షలు వారి కుటుంబంలో ఒకరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియమకాల కోసం జరిగిన ఈ చారిత్రాత్మక ఉద్యమం ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ బంగారు తెలంగాణ వైపు అడుగులు వేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని ఇవాళా దేశం అనుసరిస్తుందన్నారు. తెలంగాణ అమరవీరుల అశమాలను, కలలను సీఎం కెసిఆర్ నెరవేరుస్తున్నాడని తెలిపారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సిఎంఓ ఎస్‌డి దేశపతి శ్రీనివాస్, ఎంపిపి గజ్జల సాయిలు, పెద్ద కవితరాజు, ఎంపిపి కొత్త పుష్పలత, అత్మకమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఎఎంసి చైర్మన్ వల్లాల సత్యనారాయణ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, చిందం రాజ్‌కుమార్, కోమటిరెడ్డి వెంకట నరసింహ్మారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, రొట్టే రాజమౌళి, పంజాల శ్రీనివాస్‌గౌడ్, లింగం, రాజ మహేందర్‌రెడ్డి, బాపురెడ్డి, రాధాకృష్ణ, చల్లూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కరువు రైతాంగం డొక్కలు మాడుతున్నా తమ రాజకీయాలు నడపాలా ....!?

**ఎమ్మెల్యే సతీష్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే య సతీష్‌కుమార్

**హుస్నాబాద్, మార్చి5, ప్రభాతవార్త**

నిత్యం కరువు కోరల్లో విలవిల్లాడుతూ తిండిగింజల కోసం నకనకలాడిన మెట్ట రైతాంగంకు మంచి రోజులు తెచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం పాటుపడుతుంటే విపక్ష పార్టీలైన భారతీయజనతాపార్టీ,కాంగ్రెస్ పార్టీలు తమ రాజకీయ ప్రాపకం కోసం మోకాలడ్డుతూ రాజకీయం నెరపాలని చూడటం దౌర్భాగ్యకరమని హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితెల సతీష్‌కుమార్ మండిపడ్డారు.ప్రాజెక్టు పనులను అడ్డుకు నేందుకు వారు న్యాయస్థానాలను ఆశ్రయించి స్టేలు తేవడంతో పాటు ఇంకా నిర్వాసి తును రెచ్చగొట్టి రాజకీయపబ్బం గడుపుకుంటున్నారని విమరి ్శంచారు.నెర్రలు విడిచిన నేలను తడిపి సస్యశ్యామలం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తుంటే ఇలాంటి రైతుల పొట్టకొట్టేలా చేసే రాజకీయాలు చేయడం సమంజసం కాదని వారికి హితవు చెప్పారు. స్వయంగా రాంగోపాల్‌రెడ్డి అనే వ్యక్తి పేరిట న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసి అడ్డుకునేలా చేసిన విషయాన్ని సతీష్‌కుమార్ గుర్తు చేశారు.గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో నిర్వాసితులకు అన్యాయం తలపెడుతలేమని తలపెట్టామని విపక్షాలు నిరూపిస్తే దేనికైనా సిద్దమేనని సతీష్‌కుమార్ వారికి సవాల్ విసిరారు.గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలోని రైతాంగానికి దాదాపు లక్షా ఆరువేల ఎకరాలకు సాగునీటిని అందించబోతున్నట్లు సతీష్‌కుమార్ ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టాలనుకున్న గండిపల్లి ప్రాజెక్టు పనులను సైతం తవరలోనే చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇందుకుగాను అవసరమైన భూసేకరణ కార్యక్రమం సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు.గండిపల్లి పరిధిలో నాలుగు వేల ఎకరాలను సేకరించడం జరిగిందని ఇందుకు గాను 2013చట్టం ప్రకారం నిర్వాసితులకు పరిహారం కూడా చెల్లించడం జరిగిందని చెప్పారు.

**-20కోట్ల వ్యయంతో నియోజకవర్గ రహదారులకు మహర్దశ**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని రహదారులకు మహర్దశ పట్టినట్లు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ స్పష్టం చేశారు.ఆదివారం రోజున హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు,పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుల సహకారంతో నియోజకవర్గంలో ఎన్నోఏండ్ల కళగా ఉన్న రోడ్డు మంజూరు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.మంజూరైన రోడ్లలో హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామ నుండి మడద మీదుగా హుస్నాబాద్ వరకు 3.10కిలోమీటర్లకు రూ 2కోట్ల 50లక్షలు,కోహెడ మండలంలోని తంగళ్లపల్లి నుండి కూరెల్ల వరకు 3.30కిమీర్లకు 2కోట్లు,అక్కన్నపేట నుండి చిన్న గుబ్బడి వరకు 2.90 కిలోమీటర్లకు 1.50కోట్లు ,భీమదేవరపల్లి మండలంలోని మల్లారం నుండి కన్నారం వరకు 6.85కిలోమీటర్లకు 6.60కోట్లు,ఎల్కతుర్తి మండలంలోని ఎల్కతుర్తి మీదుగా ఉంటూరుపల్లి వయా దండెపల్లి వరకు 6.35కిలోమీటర్లు 45లక్షలు,చిగురుమామిడి మండలంలోని సుందరగిరి నుండి ఉల్లంపల్లి వరకు 3కిలోమీటర్లు 2.25కోట్లు, చిగురుమామిడి మండలం నుండి కోహెడ ఆర్ అండ్ బి రోడ్డు నుండి వయా గర్రెపల్లిపల్లి వరకు 2.40కిలోమీటర్లు 2.18కోట్లు,సైదాపూర్ మండలంలోని ఆర్ అండ్‌బి రోడ్డు వెన్నంపల్లి నుండి ఆరెపల్లి వరకు 1.20కిలోమీటర్లు 1.02కోట్లు మెత్తం 20కోట్లు మంజూరయ్యాయన్నారు.

**నిర్వాసితులకు అన్యాయం చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు అన్యాయం చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు.నిర్వాసితులకు అన్యాయం జరిగిందని నిరూపించే దమ్మున్న నాయకులు ముందుకు రావాలని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ప్రతిపక్షాలకు సవాలు విసిరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులందరికి ఇదివరకే పూర్తి పరిహారంతో పాటు పునరావాస ప్యాకేజీ కూడా ముట్టిందని ఇంకొంతమందికి సంబందించిన చెక్కులు ఆర్‌డివో కార్యాలయంలో ఉన్నాయన్నారు.

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ కోటిరూపాయలతో షెడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి,వైస్ చైర్మెన్ రామోజు రజితకృష్ణమాచారి,మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,మార్కెట్ డైరెక్టర్లు ,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**భోగ్‌భండార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే...**

హుస్నాబాద్ పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన శ్రీ సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన గిరిజన విద్యార్థుల కోసం డిటిడబ్ల్యూవో కార్యాలయాన్ని హుస్నాబాద్‌లో ఏర్పాటు చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్‌తో ఫోన్‌లో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జడ్పి చైర్మెన్ మారంపల్లి సుధీర్‌కుమార్,ఎంపిపి లకావత్ మానససుభాష్,మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,ఆయా మండలాల ఎంపిపిలు మాలోతు లక్ష్మీభీలునాయక్, కొక్కుల కీర్తి సురేష్,అక్కన్నపేట జడ్పిటిసి భూక్యమంగ,మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబో యిన రజినితిరుపతిరెడ్డితో పాటు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వెలుర్తిలో ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

## ఆర్థిక సహాయం అందజేత

**వెల్దుర్తి, మార్చి5, ప్రభాతవార్త:** వెల్దుర్తికి చెందిన ఫోటో గ్రాఫర్ గడ్డం ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఆదివారం నాడు మండల కేంద్రమైన వెల్దుర్తిలో మృతునికి కుటుంబానికి విడియో-ఫోటో గ్రాఫర్ సంక్షేమ సంఘం కుటుంబ బరోసా అనే పథకం ద్వారా 1లక్షా 80వేల రూపాయల చెక్కును రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటి కలిసి అందచేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ఫోటో గ్రాఫర్ చనిపోతే వారి కుటుంబానికి ఫోటో,విడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ కుటుంబ బరోసా అనే పథకం నుండి డబ్బులను అందచేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో విడియో-ఫోటో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి శైలేందర్, జిల్లా అధ్యక్షులు నర్సింలు, ఆనంద్ ప్రభు గౌడ్, చిన్నశంకరంపేట విడియో-ఫోటో గ్రాఫర్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్, కోశాధికారి వెంకటేశం, శివ ప్రసాద్, నర్సింలు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

**శివ్వంపేట మండలంలో ..**

**శివ్వంపేట, మార్చి5, ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలో ఆదివారం నాడు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, స్థానిక జడ్పిటీసీ సభ్యులు పబ్బ మహేష్‌గుప్తా పర్యటించి ఆయా గ్రామాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన పర్యటనలో భాగంగా దోంతి గ్రామంతో పాటు, మగ్దుంపూర్ గ్రామానికి చెందిన ఏడు బాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేశారు. దోంతి గ్రామానికి చెందిన తాటి వికాస్ చనిపోవడంతో వారి కుటుంబానికి 5వేలు, ఆదే విధంగా మర్రి గోపాల్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి మరో 5వేల రుపాయల నగదు ఆర్థిక సహాయాన్ని కుటుంబసభ్యులకు అందచేశారు. దోంతి గ్రామానికి మర్రి సత్యనారయణ మరణం విషయం తెలుసుకున్న మహేష్ గుప్తా వెంటనే కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రుపాయల ఆర్థిక సహాయం అందించారు. దోంతి గ్రామానికి చెందిన కంచి లలిత, రమేష్‌ల కూతురు వివాహనికి 5వేల రుపాయలను బహుకరించారు. మగ్ధంపూర్ గ్రామానికి వెళ్లిన మూడు బాధిత కుటుంబాలను ఆదుకున్నారు. ఆదే గ్రామానికి చెందిన రంగవల్లి నర్సింలు చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులకు 5వేల ఆర్థిక సహాయం అందించారు. సోమం బాలయ్య ఆకస్మీకంగా మరణించిన విషయం తెలువగానే అక్కడికి వెళ్లిన మహేష్ గుప్తా 5వేల రుపాయల ఆర్థి సహాయం అందించారు.సోమం మల్లమ్మ అనారోగ్యంతో చనిపోవడంతో ఆమె కుటుంబ సభ్యులకు మరో 5వేల రుపాయలను కూడ అందచేశారు.

**మాజీ సర్పంచి స్రవంతి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో..**

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన నిరుపేదలైన రాములు, నర్సమ్మల కుమారుడు మల్లేష్ వివాహనికి గాను స్థానిక మాజీ సర్పంచి స్రవంతి నవిన్ గుప్తా కూడ 10వేల రుపాయల నగదును ఆర్థిక సహయంగా అందచేసి తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. నిరుపేదల వివాహనికి గాను స్రవంతి నవిన్ గుప్తా భారత్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఈ సహాయాన్ని అందచేసి ఔదర్యాన్ని చాటుకోవడమే కాకుండా పలువురి నుండి అభినందనలు పోందారు. ఈ కార్యక్రమంలో వారాల గణేష్,కే. రవిందర్‌గౌడ్, క్రిష్ణ, నగేష్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ యాదవ్, నారాయణ తదితరులున్నారు.

## పురుషుల పొదుపు సంఘం అధ్యక్షునిగా శంకర్‌రెడ్డి



నూతన అధ్యక్షుడితో సంఘం సభ్యులు

**హుస్నాబాద్, మార్చి5, ప్రభాతవార్త**

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామ పురుషుల పొదుపు సంఘం నూతన అధ్యక్షునిగా ఆలుమల్ల శంకర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు.ఆదివారం రోజున గ్రామంలో పొదుపు సంఘం ఆరవ వార్షికోత్సవ మహాసదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సర్పంచ్ రమేస్ మాట్లాడుతూ పందిల్ల గ్రామ పురుషుల పొదుపు సంఘం అన్ని గ్రామాల కన్నా ఆదర్శంగా నడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సమితి అధ్యక్షుడు రంగు తిరుపతి,రాజిరెడ్డి,పోలవేణి రాజు,మేకల సదానందం, బొమ్మగాని మధుకర్,ఐలయ్య,కనుకయ్య,బొమ్మగాని శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు వెయ్యి కోట్లు కేటాయించాలి

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డి**

**హుస్నాబాద్‌టౌన్, మార్చి5, ప్రభాతవార్త**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి,గండిపల్లి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం రూ వెయ్యి కోట్లు కేటాయించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రోజున పట్టణంలోని అణబేరి సింగిరెడ్డిల అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు పనులు ఆంక్షల నడుమ,పోలీస్ పహారా మధ్యలో చేయించడం అప్రజాస్వామికమన్నారు.ప్రజాస్వామ్యం గల ప్రభుత్వం ప్రజలను ఒప్పించి,మెప్పించి పనులు చేసుకోవాలి గానీ భయభ్రాంతులకు గురి చేసి,లాఠీ చార్జీలు చేయించి పనులు జరపడం సరికాదన్నారు. నిర్వాసితులకు స్థానిక ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు.నిర్వాసితుల పట్ల మానవత్వంతో ఉండాల్సిన ప్రభుత్వం వారిని అనచివేస్తుందని మండి ్డారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్,నాయకులు కోమటి సత్యనారాయణ, సంజీవరెడ్డి,బెక్కంటి సంపత్,మాడిశెట్టి శ్రీధర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహ్మద్ తన్వీర్‌ను సన్మానిస్తున్న ఎంపిపి ఉపాధ్యక్షుల దృశ్యం

## మైనార్టీ కమిషన్ సభ్యుడికి ఘన సన్మానం

**న్యాల్‌కల్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులుగా మాజీ మంత్రి స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు మహ్మద్ తన్వీర్‌ను ప్రభుత్వం నియమించడంతో ఎంపిపి ఉపాధ్యక్షులు మహ్మద్ గౌసొద్దిన్ మర్యాద పూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఆదివారం జహీరాబాద్‌లోని మహ్మద్ తన్వీర్ నివాస గృహంలో గౌసొద్దిన్ తన్వీర్‌ను కలుసుకుని శుభాకంక్షలు తెలుపుతూ శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మహ్మద్ తన్వీర్‌ను రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులుగా ప్రభుత్వం నియమించినందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావుకు, అందుకు సహకరించి మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలకు గౌసొద్దిన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు మమ్మద్ రఫియోద్దిన్ తదితరులు ఉన్నారు.

## మెటల్‌కుంటలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**న్యాల్‌కల్, మార్చి 5, ప్రభాతవార్త:** మెటల్‌కుంట గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు ఆదివారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వ హించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా సర్పంచ్ పీటర్ రాజు మాట్లాడుతూ గ్రామంలోని నాగులకట్ట నుంచి ఆంజనేయస్వావి ఆలయం వరకు 2లక్షల రూపాయలతో 4వందల మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పంచాయితీ వార్డు సభ్యులు, బిఆర్ ఎస్ నాయకులు ప్రవీన్, శరీష్, వెంకటేష్, నరేందర్ బాబు, రాజ్‌రెడ్డి, జంగిలి జగన్నాథ్, శ్రీనివాస్, స్వామిదాస్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**సంగారెడ్డి టౌన్, మార్చి 5, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ రెండవ గేటు వద్ద గుర్తు తెలయని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు శనివారం సాయంత్రం గుర్తించారు. సంగారెడ్డి రూరల్ ఎస్ఐ కథనం ప్రకారం... బిక్షాటన చేసుకుంటూ జీవించే వ్యక్తి ఆకలితో, వడదెబ్బకు గురై మృతి చెంది ఉన్నట్లుగా గుర్తించామన్నారు. మృతుడి ఒంటిపై బట్టలు లేకుండా పడిపోయి ఉన్నాడని, వయసు 55 నుంచి 60 సంవత్సరాల మధ్యలో ఉంటుందన్నారు. మృ తదేహానికి పోస్టుమార్టం నిర్వహించి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో శవాన్ని భద్రపర్చినట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తిస్తే సంగారెడ్డి రూరల్ ఎస్ఐ 8712656746, సంగారెడ్డి రూరల్ సిఐ 8712 65 6719లకు సమాచారం అందించాలని సూచించారు.

## ఝరాసంగంలో రేణుకాచార్యుల జయంతి



రేణుకాచార్యుల జయంతిని జరుపుకుంటున్న జంగముల దృశ్యం

**ఝరాసంగం, మార్చి 5, ప్రభాతవార్త:** ఆదిశ్రీ జగద్గురువు రేణుకాచార్య జయంతిని ఆదివారం మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండలంలోని ఈదుపల్లి గ్రామంలో భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. వీరశైవ జంగమ సమాజన ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాలను పురష్కరించుకుని గ్రామంలోని శ్రీ రేవణ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో జయంతి వేడుకలను జరుపుకున్నారు. జయంతిని పురష్కరించుకుని స్వామి వారికి రుద్రాభిషేకం, జలాభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జయంతి వేడుకలను హాజరైన భుక్తులకు ప్రసాద వితరణ (అన్నదానం) ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో వీరశైవ జంగమ సమాజ్ అధ్యక్షులు, బాధ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు రుద్రయ్యస్వామి, కె మల్లికార్జున్, రుద్రప్పపాటిల్, వి శివరుద్రప్ప, సంతోష్‌కుమార్, ఎల్ నాగేష్, కే సంగమేశ్వర్, ఎం నాగయ్యస్వామి, డీలర్ సంగన్న, మాతృశ్రీ మఠం శివలీలమ్మ, గ్రామ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి, నగేష్ పాటిల్, నాగరాజ్ పాటిల్, శంకర్, హన్మంతురెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## గుడాటిపల్లి సర్పంచ్ దీక్ష భగ్నం



దీక్షను భగ్నం చేస్తున్న పోలీసుల దృశ్యం

**అక్కన్నపేట, మార్చి5, ప్రభాతవార్త**

అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిరా వ్సితులకు పూర్తి పరిహారం చెల్లించిన తర్వాతే ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని నిర్వాసితులు ఆందోళనలు చేపట్టినప్పటికి ప్రభుత్వం వినకుండా పోలీస్ పహారాలో ప్రాజెక్టు పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ గ్రామ సర్పంచ్ బద్దం రాజారెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం రోజు న ఆమరణ దీక్షకు పూనుకోగా ఆదివారం రోజున మద్యాహ్నం పోలీస్ బలగాలు దీక్ష శిభిరానికి చేరుకుని దీక్షను భగ్నం చేసి రాజిరెడ్డిని సిద్దిపేట పోలీస్ కమినర్ శ్వేత ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ నేతృత్వంలో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

### సిటీ చాంపియన్స్‌ను ప్రారంభించిన జోష్‌టాక్స్

ప్రాంతీయ కంటెంట్ మరియు అప్‌స్కిల్లింగ్ వేదిక జోష్ టాక్స్ ఇప్పుడు సిటీ చాంపియన్స్‌ను ప్రారంభించింది. ప్రభావం చూపడంపై దృష్టి సారించిన పెట్టుబడుల సంస్థ ఒమిడ్యార్ నెట్‌వర్క్ ఇండియా మద్దతు కలిన కార్యక్రమమిది. బహుళ మాధ్యమాల ద్వారా చేసే ప్రచారంతో ఈ కార్యక్రమం ద్వారా అర్బన్ ఛేంజ్‌మేకర్స్ మరియు భారత నగరాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తోన్న గ్రాస్ రూట్ సంస్థలను అనుగొనడం గుర్తించడం మరియు ప్రోత్సహించడం లక్ష్యంగా చేసుకున్నారు. మారి 31వరకు దరఖాస్తు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నారు.

### హెచ్‌సిఎల్ గ్రాంట్‌కు సంస్థల ఎంపిక

హెచ్‌సిఎల్ గ్రాంట్ ఎడిషన్‌కోసం పలు సంస్థలను ఎంపిక చేసినట్లు హెచ్‌సిఎల్ ఫౌండేషన్ వెల్లడించింది. పర్యావరణ విభాగంలో ప్లానెట్ ఎర్త్‌కు విద్య విభాగంలో మేఘశాలకు ఆరోగ్య విభాగంలో ఇన్నోవేటర్స్ ఇన్ హెల్త్ ఇండియాకు గ్రాంట్ అందించినట్లు హెచ్‌సిఎల్ టెక్ బోర్డు సభ్యులు హెసీసీఎల్ గ్రాంట్ జ్యూరీ చైర్‌పర్సన్ రాబిన్ అన్ అబ్రామ్స్ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 వేల దరఖాస్తులను పరిశీలించి సంస్థలను ఎంపిక చేశామని చెప్పారు.



బోరంచ పోచమ్మ తల్లిని దర్శించుకుంటున్న జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే దంపతుల దృశ్యం

## బోరంచ పోచమ్మను దర్శించుకున్న ప్రముఖులు

**మనూర్, మార్చి 5, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్య పూజలందుకుంటున్న శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే దంపతులు, వైఎస్‌ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు, నారాయణఖేడ్ నియోజకవర్గ ఇంచార్జి బాపు మల్‌శెట్టిలు వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ప్రముఖులను ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా వైఎస్‌ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు బాపుమల్‌శెట్టి మాట్లాడుతూ రానున్న శాసన సభ ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌టిపి అధికారంలోకి రావాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పార్టీ విస్తరించేలా దీవించాలని తల్లిని వేడుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌టిపి జిల్లా ఉపాధ్యక్షులు గోవింద్ యాదవ్, నాయకులు మల్‌రెడ్డి, గణేశ్, నర్సింలు, శ్రీశైలం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



జడ్‌పిహెచ్‌ఎస్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయసమ్మేళనం జరుపుకుంటున్న దృశ్యం

**చౌటకూరు, మార్చి 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో విద్యను ఆర్జించిన విద్యార్థులు ఎక్కడెక్కడో స్థిరపడి 20 సంవత్సరాల తరువాత ఒక చోట చేరుకుని సంతోషంగా రోజులు వెల్లదీశారు. అప్పట్లో తమకు విద్యను అందించిన 20 మంది ఉపాధ్యాయులతో విద్యను అందుకున్న 70 మంది విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో చేరుకుని ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. విద్యను అందుకునే సమయంలో చేసిన చిలిపి చేష్టలు, జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉల్లాసంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మురలి క్రిష్ణా, దిగంబర్, నారాయణ, రామకృష్ణ, భీమ్ శంకర్, సర్పరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కురుమల సమస్యల పరిష్కారానికి కృషి

### సంఘం నియోజకవర్గ అధ్యక్షులు

**నాగల్‌గిద్ద, మార్చి 5, ప్రభాతవార్త:** కురుమలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికి అప్పుడు పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు కురుమ సంఘం నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్ కురుమ సూచించారు. ఆదివారం మండలంలోని పూసలపాడు గ్రామంలోని బీరప్ప ఆలయా న్ని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చేరుకు న్న ప్రభాకర్ కురుమను గ్రామస్థులు, కురుమలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేఖ సంతోష్, కురుమ సంఘం నాయకుఉలు బసవ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉసిరికపల్లిలో శ్రీ బీరప్పస్వామి కళ్యాణోత్సవం

### పాల్గొన్న సురేష్‌శెట్కార్, సంజీవరెడ్డి, నగేష్‌శెట్కార్



బీరప్ప స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**మనూర్, మార్చి 5, ప్రభాతవార్త:** మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో శ్రీ బీరప్పస్వామి జాతర మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ బీరప్పస్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవ కార్యక్రమానికి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్‌లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యులు రషీద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు ఘన సత్కారం

**సిద్దిపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త :**

గోవా పీసీసీ చీఫ్, హాత్ సే హాత్ జోడో తెలంగాణ ఇంచార్జి గిరీష్ చౌదనకర్, రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు చమల కిరణ్‌కుమార్‌రెడ్డిలు సిద్దిపేటకు విచ్చేసిన సందర్భంగా అదివారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపికృష్ణ, వహబ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నాచగిరి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

**వర్గల్, మార్చి 5 (ప్రభాతవార్త):**

వర్గల్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నాచగిరి లక్ష్మీనృసింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 11వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలతో పాటు గోడపత్రికలను ఆదివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్‌పి చైర్మన్ రోజారాధాకృష్ణశర్మ, రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, ఆలయ ఈఓ కట్ట సుధాకర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న మంత్రి హరీష్‌రావు



మాచిన్‌పల్లి హనుమాన్ దేవాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

## ఆలయ అభివృద్ధికి కృషి : ఎంపీ

**దౌల్తాబాద్, మార్చి 5 ప్రభాతవార్త :** శ్రీఅభయాంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మాచిన్‌పల్లి -సీతారాంపల్లిలోని అభయాంజనేయ దేవస్థానంలో 365 రోజుల పాటు నిర్వహించిన హనుమాన్ చాలీసా మాగం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దట్టమైన అరణ్యంలో హనుమాన్ దేవాలయం ఉండటం భక్తులకు ఎంతో ప్రీతివంతమైందని అన్నారు. హనుమాన్ చాలీసా యాగం 365 రోజులు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. మాచిన్‌పల్లి నుండి సీతారాంపల్లి హనుమాన్ దేవాలయం వరకు త్వరలో రోడ్డు వేయిస్తానని హామి ఇచ్చారు. ఆనంతరం బ్రైట్‌వే ఎండి సుభాష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎంపీ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాచిన్‌పల్లి గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, తిరుమలాపూర్ గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ లకు రూ.5 లక్షల చొప్పున మంజూరు పత్రాలను అందజేసారు. తిరుమలపూర్ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్సీ యాదవరెడ్డి, నాచగిరి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరిముదిరాజ్ లు సీతారాంపల్లి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి యాగంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, సీతారాంపల్లి హనుమాన్ దేవస్థానం ఆలయ చారిటబుల్ ట్రస్ట్, దేవాలయ కమిటీ చైర్మన్ గిరీష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రణం శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్,ద్విచక్ర వాహనం ఢీ.. వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, మార్చి5, ప్రభాతవార్త :**

ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకోన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటనలో చిన్నశంకరంపేట మండలం రామాయపల్లి గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. స్దానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపిన కథనం ప్రకారం... ఎస్.కొండాపూర్ గ్రామానికి చెందిన దుర్గయ్య(57) కుచన్ పల్లిలోని విద్యుత్ ఉప కేంద్రంలో ఆపరెటర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం ఖాజాపూర్ గ్రామంలోని బందువుల ఇంటి వద్ద నిర్వహిస్తున్న శుభకార్యానికి ద్విచక్రవాహనంపై వెళ్లాడు. శుభకార్యాన్ని ముగించుకోని సాయంత్రం స్వగ్రామానికి తన వాహనంపై తిరిగివెళ్తున్న క్రమంలో రామాయపల్లి గ్రామ శివారు వద్దకు రాగానే దుర్గయ్య ద్విచక్రవాహనం అదుపుతప్పి శాలిపేట నుండి ఖాజాపూర్ వైపునకు వెళ్తున్న ట్రాక్టర్‌ను బలంగా ఢీ కోట్టాడు. దీంతో అతని తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తిసుకోని విచారిస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

### హెల్మెట్ దరించండి : ఎస్ఐ సుభాష్‌గౌడ్

ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్‌ను ధరించి ద్విచక్రవాహనం నడిపించాలని, పలు మారులన అవగాహన కల్పించినప్పటికి కొందరు వాహన చోదకులు పెడ చెవిన పెడుతున్నారని, పోలీసులు చలానాలు వేస్తారనే భయంతో హెల్మెట్‌లు ధరించ వద్దని, మి కోసం, మిమ్మల్నే నమ్ముకోని, మి ఇంటి వద్ద ఎదురుచూస్తున్న కుటుంబసభ్యుల కోసమైన హెల్మెట్‌లు ధరించాలని ఎస్ఐ కోరారు. వాహనాలకు తప్పని సరిగా బీమా చేయించాలని, ప్రమాదం సంభవించినప్పుడు బీమా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తీగుల్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న పూర్వ విద్యార్థులు

**జగదేవ్‌పూర్, మార్చి 5 (ప్రభాతవార్త):**

జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 1996-97 సంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒకరినొకరు బాగోగులు అడి సుఖసంతోషాలను పంచుకున్నారు. చదువుకున్న రోజులను నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయులతో కలిసి ఆనందంగా గడిపారు. అదేవిధంగా తమకు విద్యాబోధన చేసిన పలువురు ఉపాధ్యాయులు, స్నేహితులు మృతిచెందడంతో వారిని గుర్తుచేసుకొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు ఘనంగా శాలువాలతో సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువే సమాజానికి పరిచయం చేస్తుందని, తాము విద్యాబోధన చేసిన విద్యార్థులు ప్రస్తుతం ఏదో ఒక స్థాయిలో ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు, ఉపాధ్యాయులు ప్రభాకర్‌శర్మ, జయరాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింహ్మాచారి, సోమేశ్వర్, రాములుగౌడ్, బాల్‌రెడ్డి, తూప్రాన్ జెడ్‌పిటిసి శోభారాణి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మను దర్శించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే



కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**జగదేవ్‌పూర్, మార్చి 5 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ పూజారులు, సిబ్బంది వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో అమ్మవారి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు శ్రీ కొండపోచమ్మ అమ్మవారి దయతో పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, పూజారులు గర్నెపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శనగల కొనుగోలుకేంద్రం ప్రారంభం

**జగదేవ్‌పూర్, మార్చి 5 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు శనగల కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, అధికారులు, రైతులు హాజరుకావాలని కోరారు. వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద ఏర్పాటు చేసే కొనుగోలుకేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకుల దృశ్యం

## సంగారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి

### -విలేఖరులతో బిజెపి నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి, మార్చి 5, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి శంకర్, దోమల విజయ్ కుమార్, విక్రమ్, బిక్షపతి, కసని వాసు, చిన్నలు ఆరోపించారు. ఆదివారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయకులు మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ సంగారెడ్డిలో కాకుండా హైద్రాబాద్‌లో ఉంటే సంగారెడ్డిలో పాలన ఎలా సాగుతుందని వారు ప్రశ్నించారు. చైర్మన్ బంధువులు అన్నీ తామై పనులు చేయించుకుంటు న్నారని విచారం వ్యక్తం చేశారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 384 మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేయాల్సి ఉండగా 3వందల నుంచి 320 మంది వరకు మాత్రమే పనులు చేస్తు మిగతా వారు పని చేయకుండా ఇంట్లో కూర్చుని నెల నెల జీతాలు మాత్రం అందుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే తంతు సాగుతున్నా అడిగే నాథులు లేక అవినీతి మూడు పూవులు ఆరు కాయలుగా యదేశ్చగా సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ నాయికోటి రమేష్, 21వ వార్డు కౌన్సిలర్ మందుల నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కార్మికులు ఎవరెవరు ఎక్కడ పనిచేస్తున్నారో నిజనిర్ధారణ చేయాల్సిన అవసరం జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్‌లపై ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించకుంటే విజిలెన్స్ కమిటీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## ఉగాది విశిష్ట ప్రతిభా రత్న 2023 పురస్కార ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త :** ఉగాది విశిష్ట ప్రతిభా రత్న 2023 పురస్కార ఎంపికకు దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు అల్ ది బెస్ట్ అర్ట్స్ అకాడమీ హైదారాబాద్ అధ్యక్షులు లయన్ డాక్టర్ ఇ.ఎస్.ఎస్. నారాయణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో అదివారం అయన విలేకరులతో మాట్లాడారు. 2023 శ్రీ శోభకృత్ నామ తెలుగు సంవత్సరం ఉగాది పండుగ పర్వదిన శుభ సదర్భాన్ని పురస్కరించుకొని యావత్ భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలోని జిల్లాలోని మారుమూల పల్లెలో, పట్టణాలలో మట్టిలో మాణిక్యల్లాగా దాగి ఉన్న కవుల, కళాకారుల, రచయితల, విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు, వైద్యులు, సమాజ సేవకుల, అధ్యాత్మిక, యోగ గురువులు, కార్మికులు, కర్షకులు, క్రీడాకారుల ప్రతిభను, సేవలను గుర్తించి వారికి శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉగాది విశిష్ట ప్రతిభా రత్న పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత ్కరించడం జరుగుతుందన్నారు. అల్ ది బెస్ట్ అర్ట్స్ అకాడమీ(సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ) హైదారాబాద్ అధ్వర్యంలో ఈనెల 26న హైదారాబాద్‌లో ఉగాది విశిష్ట ప్రతిభా రత్న పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, వృద్దుల, వికాలంగుల, విద్యా వైద ్యం, సాహిత్యం, సంగీతం, నృత్యం, కళలు, క్రీడలు, కరాటే, అధ్యాత్మికం, వ్యవసాయం, ఉపాధి కల్పన, నాటకరంగం, టి.వి, సినీరంగాలలో సేవలందిస్తున్న వారు ప్రతిభావంతులు పురస్కారాల ఎంపికకు వారి సేవాలను, ప్రతిభను తెలియజేసే సర్టిఫికెట్స్, ఫోటోలు, పత్రికల క్లిప్పింగ్స్ గతంలో పొందిన పురస్కారాలు సర్టిఫికెట్స్ ఫోటోలు, జిరాక్స్ కాపీలతో పాటు 4 పాస్‌పోర్టు సైజు ఫోటోలను దరఖాస్తుకు జత చేసి ఈనెల 15వలోపు అల్ ది బెస్ట్ అర్ట్స్ అకాడమీ, డోర్ నెం 1-20-164 గోకుల్నగర్, వెంకటాపురం పోస్టు తిరుమలగిరి, సికింద్రాబాద్ పంచాలన్నారు. పూర్తి వివరాలకు 9652347207ను సంప్రదించాలన్నారు.

## కిటకిటలాడిన మల్లన్న ఆలయం



స్వామి వారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

**కొమురవెల్లి, మార్చి 5, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రానికి 7వ అదివారం భక్తులు భారీగా తరలి రావడంతో మల్లన్న అలయం కిటకిటలాడింది. కరీంనగర్, వరంగల్ తదితర పూర్వపు జిల్లాల నుంచి భక్తులు వేలా సంఖ్యలో మల ్లన్న సన్నిధికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ట్రాక్టర్లు, అటోలతో పాటు అర్టీసి బస్సుల్లో భక్తులు వేలా సంఖ్యలో తరలిరావడంతో క్షేత్రంలోని పార్కింగ్ స్థలాలు వాహనాలతో నిండిపోయాయి. స్వామి వారి క్షేత్రానికి వచ్చిన భక్తులు మల్లన్న స్వామి..మమ్మేలు స్వామి అని చేసిన నినాదాలతో స్వామి వారి అలయం మార్మోగింది. స్వామి వారి దర్శనంతో భక్తులు పులకరించిపోయారు. శనివారం రాత్రి నుంచే భక్తులు తరలివచ్చారు. భక్తులు కోనేటీలో పవిత్ర స్నానాలు అచరించి క్యూలైన్ ద్వారా స్వామి వారి అలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. 7వ అదివారం సందర్భంగా స్వామి వారిని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్,జనగామ, మెట్‌పల్లి ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజు, బిఅర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

### హిట్స్ ఆన్‌లైన్ ప్రవేశపరీక్షల తేదీలు ఇవే

హిదుస్తాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ తమ ఆన్‌లైన్ ఇం జినీరింగ్ పరీక్ష హిట్స్ ఈఈఈ మరియు లిబరల్ ఆర్ట్స్ అండ్ అప్లయి డ్సైన్స్ స్కూల్ ఆఫ్‌లా ఇతర ప్రోగ్రామ్‌ల కోసం పరీక్ష హిట్‌స్కా ట్ కోసం తేదీలను వెల్లడించింది. ఈ సందర్భగా హెచ్ఐ టీఎస్ హైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ఎన్ శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం కోసం హిట్స్ ఈఈఈ పరీక్షలు మే03 నుంచి 10వ తేదీ వరకు జరిగితే హిట్‌స్కాట్ ఆన్‌లైన్ పరీక్ష 17 మే నుంచి 18 మేవరకు జరుగుతాయి. పరీక్షల కోసం దరఖాస్తులను పంపడానికి ఆఖరు తేదీ 30ఏప్రిల్ కాగా, హిట్‌స్కాట్ కోసం ఆఖరుతేదీ 14మే అని తెలిపారు.